## రేపటి నుంచి గిరిజన క్రీడోత్సవాలు


క్రీడా మైదానాన్ని పరిశీలిస్తున్న డీడీ పోచం

ఏటూరునాగారం, డిసెంబర్ 18 : మండల కేంద్రంలోని కుమ్రంభీం మినీ స్టేడియంలో బుధవారం నుంచి 22 వరకు గిరిజన క్రీడలను నిర్వహించనున్నట్లు గిరిజన సంక్షేమశాఖ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పోచం తెలిపారు. ఈ మేరకు మినీ స్టేడియాన్ని అధికారులతో కలిసి ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోచం మాట్లాడుతూ 14, 15 ఏళ్ల విభాగాల్లో బాల, బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, క్యారం, టెన్నికాయిట్, ఆర్చరీ, అథ్లెటిక్స్ తదితర పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ మేరకు మైదానంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్లు యాలం ఆదినారాయణ, ఆలం శ్యామలత, వట్టం వెంకటేశ్, బిజ్జా, సునీత పాల్గొన్నారు.

# అన్నదాతల కన్నెర్ర

- ధాన్యం ధర తగ్గించారని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఎదుట ఆందోళన
- ఒకరిద్దరికే గరిష్ఠ ధర ఇస్తున్నారని ఆగ్రహం
- వ్యాపారులు కుమ్మక్కై ధర తగ్గించారని ఆరోపణ
- నేడు మార్కెట్‌కు సెలవు
- ఒకే రోజు 43వేల బస్తాల ధాన్యం రాక


కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

కేసముద్రం, డిసెంబర్ 18 : ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి ధర తగ్గడంతో రైతులు కన్నెర్ర చేశారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. సోమవారం ఒక్కరోజే మార్కెట్‌కు 43 వేల బస్తాల ధాన్యం విక్రయానికి వచ్చింది. వ్యాపారులు క్వింటాలు జైశ్రీరాం రకానికి గరిష్ఠంగా రూ.3,301, కనిష్ఠంగా రూ.2009, ఆర్ఎన్ఆర్‌కు గరిష్ఠంగా క్వింటాలుకు రూ.3,159, కనిష్ఠంగా రూ.2000, హెచ్ఎంటీ రకానికి గరిష్ఠంగా రూ.3,259, కనిష్ఠంగా రూ.2002 ధర నిర్ణయించారు. కాగా, మార్కెట్‌లో ఈ నెల 15న మార్కెట్‌లో పలికిన ధరల కంటే సోమవారం ధరలను తగ్గించారని రైతులు ఆందోళనకు దిగారు.

**ఒక్కరిద్దరికే గరిష్ఠ ధర...**

రైతులు మార్కెట్‌కు తీసుకొచ్చిన పంట ఉత్పత్తులకు వ్యాపారులు 'ఈ నామ్' ద్వారా టెండర్ వేస్తారు. ప్రతి రోజూ మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో టెండర్ ఓపెన్ చేసి ధరలను నిర్ణయిస్తారు. అయితే, సోమవారం మార్కెట్‌కు పరిమితికి మించి ధాన్యం రావడంతో మధ్యాహ్నం 2 గంటల తర్వాత టెండర్ ఓపెన్ చేసి రైతులకు ధాన్యం ధరలను తెలియజేశారు. గతంలో ఉన్న ధరల కంటే ప్రస్తుతం ధరలు తగ్గించారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యాన్ని బస్తాల్లోకి ఎత్తుతున్న కూలీలను అడ్డుకొని నిరసన తెలిపారు. వ్యాపారులు కావాలనే ధర తగ్గించారని ఆరోపిస్తూ మార్కెట్ కార్యాలయాన్ని ముట్టడించారు. అక్కడి నుంచి మార్కెట్ ఎదుట వరంగల్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. పరిమితికి మించి ధాన్యం విక్రయానికి వచ్చిందనే సాకుతో ఒకరిద్దరు రైతుల ధాన్యానికి మాత్రమే గరిష్ఠ ధర పెట్టి, మిగిలిన రైతుల ధాన్యానికి రూ.2800 కంటే తక్కువ ధర కేటాయించారని ఆరోపించారు. క్వింటాలుకు సుమారు రూ.400 పైగా ధర తగ్గించారని వాపోయారు. విషయం తెలుసుకున్న ఎస్సై తిరుపతి, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడినా శాంతించలేదు. కావాలనే వ్యాపారులు ధరలు తగ్గించారని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు, మార్కెట్ అధికారులు, మార్కెట్ చైర్‌పర్సన్ నీలం సుహాసినీదుర్గేశ్ రైతులతో మాట్లాడారు. మిగిలిన మార్కెట్‌లలో కంటే కేసముద్రంలోనే ఎక్కువ ధర ఉందని సర్దిచెప్పినా రైతులు వినకుండా ఆందోళనను కొనసాగించారు. ఎక్కువ ధర పలికిన ధాన్యం రైతులు అమ్ముకోవచ్చని, తక్కువ ధర పలికిన ధాన్యానికి మంగళవారం మళ్లీ టెండర్ వేయిస్తామని చెప్పడంతో రైతులు ఆందోళనను విరమించారు. సుమారు 2 గంటల పాటు రైతులు ఆందోళన చేయడంతో తొర్రూరు, నెక్కొండకు వెళ్లే రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కాగా, మార్కెట్‌కు పరిమితికి మించి ధాన్యం రావడం.., టెండర్ ఆలస్యం.. ఫలితంగా కాంటాలు కూడా లేట్‌గా ప్రారంభమయ్యాయి. దీంతో మార్కెట్‌లో ధాన్యం పేరుకుపోయింది. మార్కెట్‌లో స్థలం లేనికారణంగా చైర్‌పర్సన్ సుహాసిని మంగళవారం మార్కెట్‌కు సెలవు ప్రకటించారు. మార్కెట్ పరిస్థితులను గమనిస్తూ రైతులు ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు.

## లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి నారాయణబాబు

కృష్ణకాలనీ, డిసెంబర్ 18 : రాజీ మార్గమే.. రాజా మార్గమని, ఈ నెల 30న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో కక్షిదారులు తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పీ నారాయణబాబు సూచించారు. సోమవారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని డీఎల్ఎస్ఏ సమావేశ హాల్‌లో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవాదులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణబాబు మాట్లాడుతూ న్యాయవాదులు సోదరభావంతో మెలగాలన్నారు. నిజాయితీతో ఉంటూ పారదర్శకంగా కక్షిదారులకు న్యాయం అందించాలన్నారు. చిన్నచిన్న తగాదాలను పెద్దవిగా చేసుకోవద్దని సూచించారు. కేసులను రాజీమార్గంలో నడిపించడంతో న్యాయవాదులు తమ వంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి, జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రాంచంద్రారావు, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దులాపురం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పగడాల ఆనందరావు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ రేగుల రాకేశ్, పీపీలు విష్ణువర్ధన్ రావు, రఫీక్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, కంప అక్షయ, గార్లపాటి ప్రియాంక పాల్గొన్నారు.

## మంత్రులకు 'లోక్‌సభ' బాధ్యతలు

- ఎన్నికల ఇన్‌చార్జిలుగా నియామకం
- వరంగల్ పార్లమెంట్‌కు కొండా సురేఖ
- మహబూబాబాద్‌కు పొంగులేటి..

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 18 : లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ సన్నద్ధమవుతున్నది. రాష్ట్ర మంత్రులకు లోక్‌సభ సెగ్మెంట్ల ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించింది. ఇతర రాష్ర్టాల నేతలను పరిశీలకులుగా నియమించింది. వరంగల్ లోక్‌సభ ఇన్‌చార్జిగా కొండా సురేఖ, మహబూబాబాద్‌కు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, భువనగిరికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కరీంనగర్‌కు పొన్నం ప్రభాకర్, పెద్దపల్లికి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కాంగ్రెస్ అధిష్ఠానం నియమించింది. వరంగల్ లోక్‌సభకు రవీంద్ర దళ్వీ, మహబూబాబాద్‌కు శివశంకర్‌రెడ్డి, భువనగిరికి శ్రీనివాస్, కరీంనగర్‌కు క్రిస్టోఫర్ తిలక్, పెద్దపల్లికి మోహన్ జోషీని పరిశీలకులుగా నియమిస్తూ సోమవారం ఒక ప్రకటన జారీ చేసింది.

## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

మహాముత్తారం, డిసెంబర్ 18 : పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం జరిగింది. మహాముత్తారం ఎస్సై సుధాకర్ కథనం ప్రకారం.. మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన కొడారి రజినీకాంత్(19) అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి దవాఖానకు తరలించారు. చికిత్స పొందు తూ రజినీకాంత్ సోమవారం మృతి చెందా డు. మృతుడి తండ్రి పెద్ద రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

## తండ్రిని చంపిన తనయుడి అరెస్టు

పాలకుర్తి రూరల్, డిసెంబర్ 18 : ఆస్తి తగాదాల్లో కన్న తండ్రిని కడతేర్చిన కొడుకును అరెస్టు చేసినట్లు వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వివరాలను వెల్లడించారు. మండలంలోని సిరిసన్నగూడెనికి చెందిన గాయాల వెంకటయ్య(69)కు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. తండ్రీ కొడుకులకు గతేడాది నుంచి ఆస్తి తగాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో వెంకటయ్య తన ఇద్దరు కూతుళ్లకు ఎకరంన్నర భూమి రాసిచ్చాడు. దీంతో నర్సయ్య తండ్రితో గొడవ పెట్టుకున్నాడు. ఆవేశంతో వెంకటయ్యను కర్రతో తలపై బలంగా కొట్టగా అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమార్తె లక్ష్మి ఫిర్యాదు మేరకు సీఐ విశ్వేశ్వర్, ఎస్సై తాళ్ల శ్రీకాంత్ విచారణ చేపట్టి, నిందితుడు నర్సయ్యను సోమవారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

## రోడ్డు ప్రమాద మృతులకు పోస్టుమార్టం పూర్తి

**నేడు కమలాపురానికి మృతదేహాలు**

మంగపేట, డిసెంబర్ 18 : శబరిమలై అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఆదివారం తమిళనాడులోని పెరియాకుళం వద్ద కారు అదుపు తప్పిన సంఘటనలో కమలాపురానికి చెందిన అయ్యప్ప స్వాములు సుబ్బయ్యానాయుడు, సాంబశివరావు, వెంకటరాజు మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా, మృతదేహాలకు సోమవారం సహచర అయ్యప్ప స్వాముల సమక్షంలో అక్కడి పోలీసులు పంచనామా చేయగా, స్థానిక ప్రభుత్వ దవాఖానలో పోస్టుమార్టం పూర్తి చేశారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే మృతదేహాలను అప్పగించడంతో స్వగ్రామాలకు తీసుకొస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం వరకు మృతదేహాలు కమలాపురం చేరుకునే అవకాశం ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**




★Computer Operators, GNM Nurses, OT-Technicians & Compounders. Cont: Guardian Hospital, Opp: L.B. College, Warangal. Time: 12pm to 2 pm.
NTW-0325

★Wanted Male Councillor for our overseas consultancy (Experience Candidate will be preferred with attractive Salary). Cont: 8106349938, 9849248509.
NTW-321593

★మాస్టర్ ఫుట్‌వేర్, మండిబజార్, వరంగల్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ కావలెను. వెంటనే సంప్ర: M. అస్లాం, సెల్: 9700909950
NTW-321591

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

**BUSINESS OFFER**



★ఉ: 6 గం.ల నుండి మ: 12 గం.ల వరకు బైక్ ద్వారా గ్రామాల్లో తిరిగి శ్రీ విజయలక్ష్మి వెజ్ & నాన్ వెజ్ పచ్చళ్ళ అమ్మకం ద్వారా నెలకు 30 వేలు ఆపైన ఆదాయం వస్తుంది. బైక్ తప్పనిసరి. సంప్ర: 8143909459.
NTW-00

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**CHANGE OF NAME**

★I, KOUSER, R/O H No. 2-7-695/1, EXCISE COLONY, SUBEDARI, HANUMAKONDA-506001, T.S. Changed My Name As ASHA KOUSER W/o. HABEEB SYED
NT-324473

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం: 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565